విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, ఆదివారం 12, జనవరి 2025

బ్రిటీష్ వారిని గడగడలాడించిన వడ్డే ఓబన్న

వడ్డే ఓబన్న ఆశయాలు సాధిద్దాం
వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో వక్తలు

విశాలాంధ్ర అనంతపురం క్రైం: బ్రిటీష్ వారిపై వీరోచితంగా పోరాడి అమరుడైన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న పోరాటం యావత్తు తెలుగుజాతి గర్వించదగ్గదని , ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనమందరం పనిచేయాలని ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డిలు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు ఓబన్న అని కొనియాడారు. బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి వీర మరణం పొందిన వడే ఓబన్న జీవితం మనందరికీ ఆదర్శనీయమని గుర్తు చేశారు. సి.ఐలు దేవానంద్, వెంకటెష్, ఆర్ ఎస్ఐ జాఫర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓబన్న సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్లో శనివారం వడ్డెర యువజన సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథి పట్టణ సిఐ సాయి ప్రసాద్ మొదటగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శిస్తు వసూలు విషయంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులకు, రేనాటి పాలేగాళ్లకు మధ్య ఘర్షణల సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన పోరాటంలో వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడిగా పనిచేశారన్నారు. సమాజ హితం కోసం వడ్డే ఓబన్న చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెర యువజన సంఘం సభ్యులు పీట్ల శ్రీరాములు, సంపంగి నాగలింగ, కేతన గంగాధర్, మంజుల వెంకట యోగేష్ (యోగి), పీట్ల గోవర్ధన రామ్, మంజుల నాగార్జున, సంపంగి నరేంద్ర, పీట్ల పవన్ పాల్గొన్నారు.

ఓబన్న చరిత్రను చాటాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : పట్టణంలోని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు ఓబన్న జయంతిని తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డెర్ల సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. సీనియర్ వడ్డెర్లకు తెదేపా నాయకులు ధర్మతేజ పలువురికి సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి ఓబన్న బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి తెలుగువారి ఆత్మగౌరవం నిలిపిన మహానీయుడు అన్నారు. ఓబన్న చరిత్రను నేటి తరానికి తెలియజేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు, ముదిగల్లు యువ నేత వడ్డే రమేష్, పాల్గొన్నారు.

తొలి స్వాతంత్ర సమరయోధుడు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో వడ్డే రాజుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాల్లో భాగంగా వక్తలు మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ నిరంకుశ పాలకు వ్యతిరేకంగా సమరం జరిపిన పోరాట వీరుడు వడ్డే ఓబన్న సేవలు అందరికీ ఆదర్శం అన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎం.కె.చౌదరి, టీడీపీ నాయకులు చికెన్ శీన, జక్కల చెరువు ప్రతాప్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్ కుమార్ యాదవ్, యువ నాయకుడు షఫీ ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. వడ్డే రాజుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవి, వరదరాజులు, గుత్తి మండలాధ్యక్షులు చిరంజీవి పాల్గొన్నారు.

రేనాటి వీరుడు వడ్డే ఓటన్న

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : కృష్ణంరెడ్డిపల్లిలో వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన రేనాటి వీరుడు వడ్డెర ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న అన్నారు. వడ్డెర వృత్తిదారులు ఐక్య పోరాటాల ద్వారానే వారి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.రామకృష్ణ, సిపిఐ నాయకులు కే.రామాంజనేయులు, జి.రామాంజనేయులు, టిడిపి నాయకులు మల్లెల తిరుపతయ్య, నాగభూషణ, శ్రీరాములు, పోలన్న, కే రామకృష్ణ, గ్రామ వడ్డే సోదరులు పాల్గొన్నారు.

రాప్తాడులో..

యాడికి మండల కేంద్రంలో

విశాలాంధ్ర దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ...

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: విశాలాంధ్ర దినపత్రిక నూతన క్యాలెండర్‌ను శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అక్షరాక్షరం అభ్యుదయంగా నిత్యం సమస్య లను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్తు పరిష్కరించే విధంగా విశాలాంధ్ర పత్రి కృషి చేస్తోందన్నారు. 72 వసంతాలు పూర్తి చేసుకున్న పురాతన పత్రిక జాతీయ దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్నలను పొందుతోందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రామోహన్, రాజు, డి.హీరేహాళ్ విలేఖరి మర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కోన రోడ్డులో టిడిపి సీనియర్ నాయకులు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వ గోపాల్‌రెడ్డి, సీఐ ఈరన్న తన కార్యాలయంలో శనివారం విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా చవ్వ గోపాల్ రెడ్డి, సీ.ఐ. ఈరన్న మాట్లాడుతూ 72 వసంతాలు పూర్తి చేసుకున్న పురాతన పత్రిక జాతీయ దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్నలను పొందుతోందని, ప్రజలకు ప్రభుత్వా నికి వారధిగా పనిచేస్తున్నదని కొనియాడారు, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళుతూ పరిష్కారానికి నిత్యం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విలేఖరి మహమ్మద్ ఫరూక్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, కోన ఉప్పల పాడు మాజీ సర్పంచ్ రామకృష్ణ తెలుగు, యువత నాయకులు కోదూరు నీలకంఠ రెడ్డి, రవి, బాలాజీ పాల్గొన్నారు,

ఎన్నికల హామీని నెరవేర్చాం

విశాలాంధ్ర-రాప్తాడు : మండలంలోని ఎం.చెర్లోపల్లి గ్రామానికి రోడ్డు వేయిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నెరవేర్చామని టీడీపీ మండల ఇంఛార్జి ధర్మవరపు మురళీ తెలిపారు. మరూరు జాతీయ రహదారి నుండి చెర్లోపల్లి గ్రామం మీదుగా పాలబావి గ్రామం వరకు రూ.4.96కోట్లతో వేస్తున్న రోడ్డును శనివారం పరిశీలించారు. సంక్రాంతిలోపు రోడ్డు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

పాడి అభివృద్ధి కోసం తోడ్పాటు

విశాలాంధ్ర-శెట్టూరు: పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం తోడ్పడుతుందని ఏపిడి రమేష్ నాయక్ అన్నారు శనివారం మండలంలోని చెర్లోపల్లి, పెరుగు పాలెం, ములకలేడు, యాటకల్లు, కనుకూరు గ్రామంలో ఉపాధి నిధులతో నూతనంగా నిర్మించిన క్యాటిల్ షెడ్లను ఏపిడి రమేష్ నాయక్ ప్రారంభించి మాట్లాడారు. ఉపాధి పథకం ద్వారా మండల వ్యాప్తంగా గోకులం షెడ్లను నిర్మాణాలు పూర్తి కావడంతో రైతుల ప్రారంభించుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈసీ వెంకటరమణ, టెక్నికల్ నాగరాజు, ఈశ్వరమ్మ, చిత్రంజన్, ఫీల్డ్ అసిస్టెంట్ అరలయ్య పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నారాయణ..

విశాలాంధ్ర-శింగనమల: వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామానికి చెందిన ఎన్‌వీ నారాయణను నియమిస్తూ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్‌వీ నారాయణ మాట్లాడుతూ గతంలో అనంతపురం జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా పనిచేశానని, వైసీపీ బలోపేతానికి శాయశక్తులా పనిచేస్తానని తెలిపారు.

రూ. 9.70లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

-ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: వైద్యం పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఆసరాగా ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలోని నలుగురు బాధితులకు శనివారం అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి కింద రూ.9.70లక్షల చెక్కులను శనివారం బాధితులకు అందజేశారు. రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన అమరనాథ్‌కు రూ.4.50లక్షలు, చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామానికి చెందిన మురళి ముత్యాలుకు రూ.2. 56లక్షలు, అనంతపురం రూరల్ మండలం చియ్యేడుకు చెందిన గాజుల షాకీర్ కు రూ.39,752వేలు, ఆకుతోటపల్లికి చెందిన గుగ్గిళ్ల అశ్వినికి ఎల్.ఓ.సి కింద 2.25లక్షల్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. లబ్దిదారులు సీఎం చంద్రబాబు , ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీ చేనేత కార్మిక సంఘం క్యాలెండర్ విడుదల చేసిన ఏడీ

విశాలాంధ్ర-అనంతపురం: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం చేనేత జౌళి శాఖ కార్యాలయంలో ఏడీ శ్రీనివాసులు రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేనేత కార్మికులకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి వివరంగా తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత పథకాలను ప్రతి ఒక్కరూ లబ్ధి పొందే లాగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, చేనేత కార్మిక సంఘ కమిటీ సభ్యులు శేఖర్, రాము, ఎర్రిస్వామి, కృష్ణమూర్తి, రామాంజి, వెంకట్రాముడు, తదితరులు పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్ట్..సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర-యాడికి : మండలంలో పలు దొంగతనాలు చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వెంగమనాయుడు కాలనీ, యాడికి జల్లా ఓబులేసు(24), రాఘవేంద్ర కాలనీ, యాడికి దూదేకుల ఖలీల్(21), రాఘవేంద్ర కాలనీ, యాడికి చింతా గోవర్ధన్(30) వీరంతా కలిసి దొంగతనాల్లో పాల్గొన్నారు. ఎస్పీ జగదీశ్, తాడిపత్రి సబ్-డివిజనల్ పోలీస్ అధికారి పి.రామకృష్ణుడు ఆదేశాల మేరకు యాడికి ఇన్స్పెక్టర్ ఎం .ఈరన్న తన సిబ్బందితో కలసి శనివారం యాడికి సమీపంలో గల చైతన్య హిల్స్ వద్ద ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి 3 కేసుల్లో దొంగతనం కాబడిన సొత్తును స్వాధీనం చేసుకొన్నామని పోలీసులకు తెలిపారు.

జల్లిపల్లిలో 13, 14న సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కూడేరు: సమండల పరిధిలోని జల్లిపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు శనివారం తెలిపారు. 13వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు మహిళలకు ముగ్గుల పోటీలు ఉంటాయని, గెలిచిన వారికి, మూడు బహుమతులకు కలిపి 13 తులాల వెండి దీపాలు ఇస్తున్నట్లు తెలిపారు. 14నమంగళవారం ఉదయం 8 గంటలకు పురుషులకు పరుగు పందెం ఉంటుంది. మొదటి బహుమతి రూ.3116 రెండవ బహుమతి రూ.2116 మూడవ బహుమతి రూ.1116 ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు కబడ్డీ పోటీలు నిర్వహించిమొదటి, రెండు, మూడు బహుమతులు వరుసగా రూ.5116. రూ.3'116, రూ.2,226 ఇస్తున్నట్లు తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు మహిళలకు కుర్చీ ఆటలు మొదటి బహుమతి రూ.1000, రెండవ బహుమతి రూ.500 ఇస్తున్నట్లు తెలిపారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా అధ్యక్షులు కోట్రెష్...

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్ : రాయదుర్గం పట్టణం ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ నాయకులు శనివారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కోట్రెష్ మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావజాలం లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను నైతిక విలువలను మానవత్వాన్ని పెంపొందించడానికి అఖిల ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేసిందన్నారు.1934లో ఏర్పాటైన ఆంధ్ర రాష్ట్ర యువజన సమాఖ్య స్వతంత్ర ఉద్యమంలో యువతను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసింది దేశాన్ని పట్టిపీడిస్తున్న తెల్ల దొరలను తరిమిందన్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరం 1959 మే 3వ తేదీన అఖిల భారత యువజన సమైఖ్య ఏఐవైఎఫ్‌గా ఆవిర్భవించిందన్నారు. నేటి వరకు యువజన హక్కుల సాధనకు సామాజిక అభివృద్ధికి పాటుపడుతూ ఉన్నదన్నారు. ఈ నేపద్యంలో 2025 ఫిబ్రవరి 6, 7,8, 9వ తేదీలలో శ్రీకాకుళంలో జరగనున్న రాష్ట్ర 22వ మహాసభలు బావి యువజన ఉద్యమాలకు శంఖారావం పూరించనుందన్నారు. మహాసభల్లో యువతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకి 70 శాతం పైగా ఉద్యోగాలు కేటాయించా లని కియా జిందాల్‌లో యువత పని ఒత్తిడిని తగ్గించి స్థానికులకే 70 శాతం ఉద్యోగాలు కేటాయించాలని, ఆన్లైన్ రమ్మీ బెట్టింగ్ యాప్‌లను నిర్మూలించాలని, ఆన్లైన్ మోసాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని కోరారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు వాలంటీర్లకు రూ.10 వేల గౌరవ వేతనంతో వెంటనే ఉద్యోగాల్లోకి తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి మేజర్ మైనర్ సబ్జెక్టు విధానాన్ని తొలగించాలి ప్రతి పేద విద్యార్థికి యువతకి ప్రతి పేద కుటుంబానికి అందరికీ సమానమైన విద్య వైద్యం ఉపాధి అవకాశాలు అందేలాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని, ఈ మహాసభలో వీటి పైన ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టి నిర్ణయించబోతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ తాలూక అధ్యక్షులు కుమార్ ,తాలూకా సహాయక కార్యదర్శులు నవీన్, నాగయ్య, శంకర్ మారేష్, నాయకులు జునైద్, అమన్, సోహెల్ పాల్గొన్నారు.

ఇంటి నుంచి నలుగురు పిల్లలు పరారీ..

- 2 గంటల్లోనే ఆచూకీ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు
- పోలీసులను అభినందించిన ఎస్పీ

విశాలాంధ్ర-డీ.హీరేహాల్ : డి.హీరేహాళ్ మండలం జాజరకల్లు గ్రామానికి చెందిన నలుగురు మైనర్ పిల్లలు.. తల్లిదండ్రులు మందలించారని మనస్థాపానికి గురై శనివారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో చెప్పాపెట్టకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. ఈ నలుగురు పిల్లలు ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరుగు పొరుగు ఇళ్లకు చెందిన వారు. నలుగురు పిల్లల ఆచూకీ గుర్తించి అప్పగించాలని జాజర కల్లుకు గ్రామవాసి అమరేష్ డి.హీరేహాళ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ఎస్పీ జగదీష్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎస్పీ రెండు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ పర్యవేక్షణలో డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో బృందంగా వెళ్లి కర్నాటక రాష్ట్రం ఉలిగి గ్రామంలో ఉన్నట్లు పిల్లలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కౌన్సెలింగ్ నిర్వహించి అనంతరం ఆ నలుగురు మైనర్ పిల్లలను వారి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. కేవలం 2 గంటల వ్యవధిలో పిల్లలను అప్పగించిన రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ, డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్ రెడ్డి, పోలీసు సిబ్బందిని ఎస్పీ జగదీష్, కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబులు అభినందించారు.

గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

- గ్రామాల్లో పోలీసుల కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర అనంతపురం క్రైం: గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ జగదీష్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పోలీసులు జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు.పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కర్నాటక మద్యం, నాటుసారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో, పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లు, హోటళ్లు, డాబాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని గ్రామస్తులను హెచ్చరించారు.

సంక్రాంతి కానుకలు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు ఆధ్వర్యంలో శనివారం వజ్రకరూరు మండల కేంద్రంలో పారిశుధ్య, తాగునీటి కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా, ఎస్సై నాగస్వామి హాజరయ్యారు. కందిబేడలు, బెల్లం, పొలిగిరవ్వ, మైదా పిండి, సొంటి సోపులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు.

టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న కార్యకర్త సుదర్శన్..

విశాలాంధ్ర-కణేకల్లు : మండలంలోని కళ్ళుకుర్తి గ్రామంలోని టీడీపీ కార్యకర్త వాల్మీకి సాధికార సమితి సభ్యులైన సుదర్శన్ తెలుగుదేశంలోని శాశ్వత సభ్యత్వం కోసం అక్షరాల లక్ష రూపాయలతో టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కూటమితోనే సాధ్యం

విశాలాంధ్ర-పామిడి : రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని సొరకాయల పేట గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన గోకులం షెడ్ల శనివారం టిడిపి నాయకులు అధికారులు ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఉపయోగపడేలా ఉపాధి హామీ నిధులను వినియోగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో తేజోష్ణ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సింగనహాళ్లిలో నాకాబందీ

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ ఆదేశాల మేరకు బొమ్మనహాళ్ ఎస్సై నబీరసూల్ మండల పరిధిలోని సింగనహళ్లి గ్రామంలో శనివారం తెల్లవారుజామున నాకాబందీ నిర్వహించారు. గ్రామంలోని రౌడీ షీటు ఇళ్లను, కలమ దొడ్లను పరిశీలించారు. గొడవల జోలికి వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఏఎస్ఐ హనుమంతరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నరేంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణకారుల అభివృద్ధి తమ లక్ష్యం

విశాలాంధ్ర-తాడిపత్రి: స్వర్ణకారుల అభివృద్ధి తమ లక్ష్యమని స్వర్ణకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు యు.జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్వర్ణకారుల సంఘం కార్యాలయం వద్ద రాష్ట్ర స్వర్ణకారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా యు.జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ యంత్రాలు రంగ ప్రవేశం చేయడంతో స్వర్ణకారులకు చేతి పనులు తక్కువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు జి.షామీర్ భాష, ఎస్ఎండి. తాజుద్దీన్, సెక్రటరీ సలీం భాష, వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం. షబ్బీర, వైస్ ప్రెసిడెంట్ ఎస్.బషీర్, ట్రెజరర్ ఏ.ఖాజా జాయింట్ సెక్రెటరీ హెచ్. ఇస్మాయిల్, డైరెక్టర్స్ హుస్సేన్ పీరా, షేక్షావలి, కే.ఖాజా, జి.ఇమామ్, కాజా పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో 1999-2000 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 25 సంవత్సరాల తర్వాత కలుసుకుని ఒకరికొకరు పలకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాటి విద్యాబోధన తోనే నేటి ఉన్నత స్థాయికి ఎదిగామని గురువర్యులను కొనియాడారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విశ్వనాథరెడ్డి, ప్రభుదాస్, అల్లాబకాస్, మదర్ వలి, సుదర్శన, తిమ్మప్ప, నరేష్ ,నాగేంద్ర, రామాంజనేయులు, రామకృష్ణ ,అంజన్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, అశోక్, వేణుగోపాల్, ధనుంజయ, మల్లేశ్వరి, సాయి లీల, ప్రభావతి నాగవేణి, శ్రీదేవి, అంజలి, మానస, ప్రవల్లిక ,అనురాధ, పూర్వ విద్యార్థులు 300 మంది పాల్గొన్నారు.

శబరిమలైకు అయ్యప్పలు పయనం

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ గ్రామంలో శనివారం చెరువుగట్టు దగ్గర ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల దీక్షలో ఉన్న అయ్యప్పలు శబరిమలైలో జరుగుతున్న అఖండ మకర జ్యోతి దర్శనం కోసం బయలు దేరారు. ముందుగా దేవాలయంలో ఇరుముడి కార్యక్రమాలు నిర్వహించారు. స్వాములు పాటలు భజనలతో ఆలయ ప్రాంగణమంతా హోరెత్తించారు. అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం కనేకల్ నుండి శబరిమలైకు భజనలతో బయలుదేరారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు పేర్కొన్నారు. శనివారం గోళ్ళ గ్రామంలో సర్పంచ్ కవిత అధ్యక్షతన గోకులం షెడ్లను ప్రారంభించారు. వాటర్ షెడ్ చైర్మన్, మండల కన్వీనర్‌లు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రజల మేలు కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని, ప్రతి గ్రామానికి పదుల సంఖ్యలో గోకులం షెడ్లను అందజేస్తున్నారన్నారు. మాజీ సర్పంచ్ రామ్మోహన్‌యాదవ్,ఎంపీటీసీ ఓబయ్య పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ రాష్ట్ర జట్టుకు ధర్మవరం బాలిక ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: జాతీయస్థాయిలో స్థాయిలో జనవరి 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు తమిళనాడు రాజధాని చెన్నై నగరంలో జరిగే అండర్ 17 బాలికల ఎస్‌జి ఎఫ్ నేషనల్ గేమ్స్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టుకు ధర్మవరం పట్టణానికి చెందిన బాస్కెట్ బాల్ క్రీడాకారిణి జి.కిరణ్మయి ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ సోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. గత సంవత్సరం అక్టోబర్ 26వ తేదీ నుండి29 తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లా మార్టూరు లో జరిగిన టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ చూపించి, కిరణ్మయి ఎంపిక పట్ల ధర్మాంబా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయ ల్పాడు హిదయతుల్లా, కోచ్ సంజయ్, హర్షం వ్యక్తం చేశారు.

13, 14న సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-ధర్మవరం: మన తెలుగు సంస్కృతిని, గ్రామీణ ఆటలను, పాటలను నేటి తరం మరచిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంక్రాంతి సందర్భంగా ధర్మవరంలో ఈనెల 13వ 14వ తేదీలలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. గాలిపటాలు, గోలీలు, బొంగరాలు, సంప్రదాయ కళలు: జిల్లా కోడి, గంగిరెద్దులు, హరిదాసు, (ముగ్గుల పోటీలు), పల్లెటూరు ప్రత్యేక వంటలు (పిండి వంటలు) పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించడమే మన కర్తవ్యం అని తెలిపారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి:15 వేలు, తృతీయ బహుమతి రూ. 10 వేలు, ఉంటుందన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ బహుమతులు మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేయబడునని తెలిపారు.

ఆసక్తి గలవారు భాను: 8688010509, నాగమణి: 9346634715, సంప్రదించాలన్నారు. అదేవిధంగా

ఇసుక సంచి 120 కేజీ వెయిట్ లిఫ్ట్ పోటీ బహుమతులు లలో మొదటి బహుమతి రూ.15 వేలు .,రెండో బహుమతి: 10,000, మూడవ బహుమతి రూ.5 వేలు ఉంటుందన్నారు. ఈ పోటీలకు గాను అజయ్: 9000931668, మహేష్: 9985163381 సంప్రదించాలన్నారు. కబడ్డీ పోటీలో మొదటి, రెండవ బహుమతులు వరుసగా రూ.25 వేలు, రూ.15 వేలు ఉంటుందన్నారు. ఈ పోటీలకు గాను ప్రతాప్: 8884414412, కోచ్ పృథ్వి 9966492540 సంప్రదించాలన్నారు.

గంగిగోవు లాంటి పత్రిక విశాలాంధ్ర..లేపాక్షి ఎస్ఐ

విశాలాంధ్ర-లేపాక్షి : గత 70 సంవత్సరాలకు పైగా ప్రజా సమస్యలను నిరంతరం ప్రచురిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న గంగిగోవు లాంటి పత్రిక విశాలాంధ్ర అని లేపాక్షి ఎస్ఐ నరేంద్ర పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ మరింత చేరాలని ఆకాంక్షించారు.

గోకులం షెడ్లను ప్రారంభించిన ఏపీడి

విశాలాంధ్ర-గుడిబండ: మండలం పరిధిలోని రాళ్లపల్లి పంచాయతీలో రైతులు రత్నమ్మ, నీలావతి, సన్నమ్మలకు చెందిన మినీ గోకులం షెడ్లను శనివారం ఉపాధి హామీ పథకం ఏపీడి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ క్రమంలో ఏపీడి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులను ఆదుకోవాలని సంకల్పంతో మినీ గోకుల షెడ్లకు రెండు లక్షల ముప్పై వేల రూపాయలతో మంజూరు చేసిందని అలాగే రాళ్లపల్లి పంచాయతీలో మూడు గోకులం షెడ్లను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు లోకేష్, తిరుమల గౌడ్,దాసన్న, మాజీ సర్పంచ్ నారాయణప్ప, మాజీ ఎంపీటీసీ నజీర్, జగదీష్,జైపాల్,రియాజ్ పాల్గొన్నారు

వడ్డే ఓబన్న అందరికీ ఆదర్శప్రాయం

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : వడ్డే ఓబన్న మనందరికీ ఆదర్శనీయుడని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కొనియాడారు. పుట్టపర్తి కలెక్టరేట్లో వడ్డే ఓబన్న 218 వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డిఆర్ఓ పార్థసారథి, వడ్డెర సంఘం నాయకులు హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహా రెడ్డికి వడ్డే సైన్యాధ్యక్షుడుగా పనిచేశారని తెలిపారు. ఆంగ్లేయులు రైతులపై విధించిన శిస్తు రద్దు కోసం, ఆడపిల్లల రక్షణ కోసం వడ్డే ఓబన్న ప్రాణాలు లెక్కచేయకుండా పోరాటం చేశారని తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీకి మద్దతుగా నిలిచిన వడ్డెర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించానని, వడ్డెర్లను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని వడ్డెర కార్పొరేషన్‌కు అధిక నిధులు ఇచ్చి వారి జీవన విధానాన్ని పెంపొందించాలని కోరినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసే విధంగా స్థలాన్ని కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కోరారు. డీఆర్ఓ విజయ సారథి, బీసీ వెల్ఫేర్ అధికారి నిర్మల జ్యోతి పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలని హిందూపురం ఎంపీ బీకే పార్థ సారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలిపారు. కొత్త చెరువులోనే పుట్టపర్తి రోడ్డులోని వడ్డే ఓబన్న విగ్రహం వద్ద వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో ఆయన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్‌కట్ చేసి జన్మదినం వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధా, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ, జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించడం హర్షణీయం : ఎమ్మెల్యే కందికుంట

విశాలాంధ్ర-కదిరి: వడ్డే ఓబన్న 218వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు.శనివారం స్థానిక అంబేద్కర్ కూడలిలో వడ్డే ఓబన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల వారు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించినప్పుడే ఆయా వర్గాలలో అభ్యున్నతి సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వెనుకబడిన వర్గాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన వర్గాల ప్రజలందరు తమ హక్కుల సాధించుకోవడం కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో కుంచపు గంగరాజు, ఆరు మండలాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

బ్రిటీష్ వారిని ఎదిరించిన ధీశాలి

విశాలాంధ్ర -కొత్తచెరువు: స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన వీరశాలి వడ్డే ఓబన్నను,ప్రతి ఒక్కరూ

వడ్డె ఓబన్న గొప్ప వీరుడు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని అబ్దుల్ కలాం విగ్రహం వద్ద వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలను వడ్డెర సంఘం నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి, ఎన్నో వేలమందిని వీరులుగా తయారు చేసి రేనాటి వీరుడు అని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు. అదేవిధంగా ధర్మవరం పట్టణం నుండి పుట్టపర్తికి వెళ్లే మార్గమధ్యలో నూతనంగా నిర్మించబడిన కాలనీలకు వడ్డే ఓబన్న పేరు నామకరణం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. వడ్డెర సంఘం నాయకులు అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

ఘనంగా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు, వడ్డెర్ల సంఘం నాయకులు, సంయుక్తంగా ఓబన్న చిత్రపటం ముందు కేక్‌కట్ చేసి, ఓబన్న అమరహై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ అనంతా చారీ, ఎంపిపి తుమ్మల పర్వీన్ భాను, సినియర్ సహాయకులు పద్మనాభరెడ్డి, టీడీపీ కన్వీనర్ జయ చంద్ర, సింగిల్ విండో సొసైటీ మాజీ అధ్యక్షులు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి జరిపిటి అంజినప్ప పాల్గొన్నారు.

భూమి శిస్తు రద్దుకై పోరాడిన యోధుడు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల టిడిపి కార్యాలయం (అన్నా క్యాంటీన్)లో వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఎన్డీఏ కూటమి నాయకులు వడ్డెర్ల సంఘం నాయకులు నివాళులు అర్పించారు. వడ్డె ఓబన్న భూమిశిస్తు రద్దు కోరుతూ బ్రిటీష్ వారిపై పోరాటం చేసి చరిత్రలో నిలిచిపోయాడని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు, మాధవ నాయుడు కన్వీనర్లు శ్రీరాములు, సిద్దయ్య, రమణమ్మ, కౌన్సిలర్లు సప్తగిరి, హనుమంతు, సిపిఐ డివిజన్ కార్యదర్శి వడ్డీ శ్రీరాములు, సంఘం నాయకులు వడ్డి యల్లప్ప, వడ్డి రాజు,వడ్డి పాల్గొన్నారు.

సీఎంకు వడ్డే ఓబన్న చిత్రపటం అందజేత : గుంటూరులోని ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్ర బాబు నాయుడుకు జిల్లా వడ్డెర సంఘం నాయకులు వడ్డే ఓబన్న చిత్రపటాన్ని బహుకరించారు, మంత్రి సవితమ్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్య సాయి టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డె అంజినప్ప, వడ్డెర కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు దేవళ్ళ మురళి, వడ్డెర సాధికారిక కమిటీ చైర్మన్ వెంకట్,హనుమయ్య, వెంకట గిరి పాలెం శ్రీనివాసులు, మహేంద్ర, పాల్గొన్నారు.

ముదిగుబ్బలో..

వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

తాడిమర్రి, విశాలాంధ్ర : తాడిమర్రి పరిసర ప్రాంతాల వారు వీరభద్ర స్వామి గుడి దగ్గర నుంచి రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు బోనసంచా పేలుస్తూ ఫ్లెక్సీ పట్టుకుని స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్నకు నివాళులర్పించారు. తాడిమర్రి సెంటర్లో కేకు కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో కండక్టర్ చలపతి బల్లో హనుమంతు లక్ష్మన్న హరినాథ్ రమణయ్య ప్రసాద్ తదితర వడ్డే కులస్తులందరూ పాల్గొన్నారు.

జీవో రద్దు చేయడం పట్ల ఎస్‌టీయూ హర్షం

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 117 ని పరిగణములోకి తీసుకొని వాటిని రద్దు చేయడం పట్ల. ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోణంకి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శిలు సంపత్ కుమార్, రవిచంద్ర, వెంగమనాయుడు, ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల పాఠశాలలకు జీవం పోసినట్టు అయిందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం వలన ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య కూడా పెరుగుతాయి అన్నారు. ఈ జీవో రద్దు చేయడం పట్ల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉద్యోగుల ఆర్థిక విషయాల్లో కూడా తక్షణమే చర్యలు తీసుకొని ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు శ్రీనివాసులు, శివయ్య, మల్లికార్జున, శంకర్, హనుమంతు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అప్పులపాలై రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర, తాడిమర్రి : పంట సరిగా రాక చేసిన అప్పులతో దిక్కుతోచని స్థితిలోమండలంలోని దాడితోట గ్రామంలో శనివారం శనివారం మధ్యాహ్నం కూనప్ప గారి నాగేష్ (41) ఆత్మకు పాల్పడ్డాడు. భార్య లక్ష్మీదేవి కుటుంబ పెద్దను కోల్పోయి అప్పులు ఊబిలో చిక్కుకున్న లక్ష్మీదేవికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-ముదిగుబ్బ : డీఎంహెచ్ఓ ఫైరోజా బేగం శనివారం మొలకవేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, వాక్సిన్ రూమ్, లేబర్ రూమ్,వర్డ్స్ ఒపీ రూమ్ పరిశీలించారు. ఈ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. బి.నాగేంద్ర నాయక్, డాక్టర్. వి.టి. రోజా ఎంపీహెచ్ ఈవో వేణుగోపాల్‌రెడ్డి, పిహెచ్ఎన్ లక్ష్మి నరసమ్మ, ఫార్మసిస్ట్ ఎం.వినయ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ మహబూబ్ బాషా, స్టాఫ్‌నర్స్ శైలజ, పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళ కడుపులో 7కిలోల గడ్డ తొలగింపు

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని రేణుక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. శనివారం ఓ మహిళ కడుపులో ఉన్న 7 కిలోల గడ్డను శస్ర చికిత్స ద్వారా తొలిగించారు. వైద్యులు తెలిపిన వివరాలు.. నల్లచెరువు మండలం తవలంమర్రి గ్రామం దిగువపల్లికి చెందిన మానసిక రోగి మంజుల ఈ నెల 8న రేణుక హాస్పిటల్‌కు వచ్చింది. గత 6 సంవత్సారాలుగా పొట్టవాపుతో ఇబ్బంది పడుతుతొందని బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తీసుకెళ్లి చూపించానని, అనంతరం ఆర్ఎస్ రోడ్డులోని రేణుకా హాస్పిటల్‌లో చూపించిగా వైద్యం చేసేందుకు వైద్యులు సరేనన్నట్లు రోగి తల్లి చెప్పారు. దీంతో వైద్యులు అన్ని పరీక్షలు చేసి రోగికి అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని చెప్పారు. అందుకు పేషెంట్, వారి బంధువులు అంగీకరించడంతో వైద్య బృందం డాక్టర్. రేణుకారెడ్డి, డాక్టర్ రిషిత రెడ్డి డాక్టర్ విజయ్‌బాబు, డాక్టర్ భాస్కర్ నాయక్ లు దాదాపు బూడిగడ్డలు శ్రమించి శస్త్ర చికిత్స ను విజయవంతంగా నిర్వహించారు. మహిళ కడుపులో నుంచి 7 కిలోల ఫైబ్రయిడ్ తో పాటు 7 కిలోల గడ్డను తొలగించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు రేణుకా రెడ్డి తెలిపారు. ఇలాంటి ఎన్నో రకాల శస్త్రచికిత్సలకు ఇక్కడి ప్రజలు బెంగళూరు హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్తుంటారని అలాంటి వారికి కదిరిలోనే ఇలాంటి ఆపరేషన్లు చేసి మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నమని డా. రేణుకారెడ్డి, డా.అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు.

వైసీపీ లేపాక్షి మండల కన్వీనర్‌గా నిషార్

విశాలాంధ్ర-లేపాక్షి: వైసీపీ లేపాక్షి మండల కన్వీనర్‌గా లేపాక్షి చెందిన మైనార్టీ నాయకుడు నిస్సార్‌కు ఆ పార్టీ అధిష్టానం మండల పగ్గాలను అప్పగించింది. శనివారం సాయంత్రం కన్వీనర్ నూతనంగా ఎన్నుకోవడంతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్థానిక వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కన్వీనర్ పూలమాలలో సెలవులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజన్‌రెడ్డి మాజీ ఎంపీపీ అనుక్ బింగి పల్లె శంకర్ రెడ్డి బోర్లు అంజన్ రెడ్డి రామంజి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్ల పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని శనివారం సీడీపీఓ లక్ష్మి తెలిపారు. రాజేంద్రనగర్-4(ఓసి), రామ నగర్-3(ఎస్టీ), హెల్పర్ల పోస్టులు ధర్మవరం పట్టణంలో సంజయ్ నగర్, దుర్గానగర్-1(బీసీ-ఇ), రామనగర్-3(బీసీ-డి), రామనగర్-7(ఓసి), మల్లేనిపల్లి(ఎస్సీ), సి.బత్తల పల్లి(ఎస్సీ) లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఈనెల 25వతేదిలోపు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు పదో తరగతి పాస్ అయి ఉండాలని, 01.07.2024నాటికి 21 సంవత్సరాల నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. స్థానికంగా వివాహిత మహిళ ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు పంచాయతీ లేదా వార్డు పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాలలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పూర్వ విద్యార్థుల చేయూత

విశాలాంధ్ర-ధర్మవరం: డిసెంబర్ 24వ తేదీ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పూర్వ విద్యార్థి మండోజి మెయిన్ ఖాన్ వైద్య ఖర్చుల నిమిత్తం ఎన్నో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన కదిరి 1980 యస్‌యస్‌సీపూర్వ విద్యార్థుల సంఘం వారు చందాలు చేసి రూ.90 వేలను కదిరిలో గల వారి స్వగృహంలో ధర్మవరం నుండి వెళ్లి అందించినట్లు పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు కృష్ణమూర్తి తెలిపారు. ఇంతవరకు మానసధీర స్వచ్ఛంద సేవా సంస్థ వారు, పూర్వ విద్యార్థుల సంఘం విద్యార్థులు కలిసి మరల రూ.1.15 లక్షలను ఆర్థిక సహాయం అందజేశారని చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులు పూర్వ విద్యార్థుల సంఘం వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాజీ పీర్, రాజారెడ్డి, మైనుద్దీన్, అమర్నాథ్ రామాంజి, లక్ష్మీనారాయణ, నిజాం, బాబురావు, వారి స్నేహితులు పాల్గొన్నారు.

ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు ఎన్నికలకు మండల పరిధిలోని వసంతపురం నడిమిగడ్డ పల్లి, పోతుకుంట, గోట్లూరు ఎన్నికలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ధర్మవరం రూరల్ వెటర్నరీ డాక్టర్ శేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వసంతపురం లో ఈనెల 18వ తేదీ, పోతుకుంట అండ్ నడిమి గడ్డపల్లిలో 25వ తేదీ, గోట్లూరుకు ఫిబ్రవరి 5వ తేదీలలో జరుగుతాయని తెలిపారు. ఈ ఎన్నికలకు డాక్టర్ రమాదేవి, డాక్టర్ స్వర్ణలత ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహిస్తామని, నామినేషన్లు ఈనెల 18,25 ఫిబ్రవరి 5వ తేదీలో ఉంటుం దని తెలిపారు. ఎన్నికలు కూడా ఈ తేదీలలో ఉంటుందని తెలిపారు. ఎన్నికల ఫలితాలు ఈనెల 18వ 25వ ఫిబ్రవరి 5వ తేదీలలో ప్రకటించబడుతుందని తెలిపారు.

క్రమం తప్పకుండా వ్యాక్సిన్లు వేయాలి

విశాలాంధ్ర-అగళి : జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం మండలంలోని బొమ్మరసనపల్లి ఆర్జిహల్లి,హెచ్చి హళ్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నపిల్లలకు వేసిన వ్యాధి నిరోధక టీకాల వివరాలను తనిఖీ చేశారు. ఎంతమంది చిన్నారులకు ఏఏ టీకాలు వేశారని, డాక్టర్లను, పీహెచ్ఎన్ లక్ష్మీదేవిని సూపర్ వైజర్ నర్సారెడ్డిలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లలకు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, పీహెచ్ఎన్ లక్ష్మీదేవి, సూపర్వైజర్లు నర్సారెడ్డి, జయమ్మ పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా సాయికుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాసపల్లి సాయికుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకం ఉంచి పెద్ద అవకాశం కల్పించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, నాకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి, మాజీ మంత్రి పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉష్శ్రీ చరణుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రతిఒక్కరూ సహకరించాలని, ఐక్యంగా ముందుకు సాగుదామమని కోరారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టకు చర్యలు

విశాలాంధ్ర-అగళి : సువర్ణముఖి నదిలోని ఇసుక అక్రమంగా కర్ణాటకకు తరలించకుండా కట్టడి చేయడానికి శనివారం పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ఆర్డీవో ఆనంద్ కుమార్ మడకశిర సిఐ రాజకుమార్‌లు సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేయడానికి స్థలాలను పరిశీలించారు. నందరాజనపల్లి కదిరేపల్లి గ్రామాలలో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం మండలంలోని వివిధ నిర్మాణాలకు ఉచితంగా ఇసుకను తరలించడానికి అనుమతి ఇచ్చిందని అయితే కొందరు ఇదే అదనుగా భావించి అక్రమ సంపాదకు తేరలేపి కర్ణాటకకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఫిర్యాదులు అందాయని, తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.వీరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా ...

విశాలాంధ్ర-కదిరి: కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ పదవికి కదిరప్ప రాజీనామా చేశారు. అనివార్య కారణాల వలన పదవికి రాజీనామా చేసానన్నారు. సహకారం అందించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

వైసిపి మండల కన్వీనర్‌గా రామకృష్ణారెడ్డి..

విశాలాంధ్ర-చిలమత్తూరు: వైసీపీ సీనియర్ నాయకుడు ఎస్.రామకృష్ణ రెడ్డి చిలమత్తూర్ మండల నూతన కన్వీనర్‌గా శనివారం బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు పార్టీ కోసం కష్టపడుతూ ఎన్నోసార్లు ఎన్నో ఇబ్బందుల గురి చేసినప్పటికీ వెనకడు వేయకుండా పార్టీ బలోపేతానికి పాటుపడ్డానని తెలిపారు. పదవుల కోసం ఆరాటపడే వ్యక్తిత్వం లేనివాడిగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే ఒక డైనమిక్ లీడర్ గా గుర్తింపు తెచ్చుకున్నందుకు వైసిపి హిందూపురం ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి, అధిష్టానం మేరకు ఈరోజు మండల కన్వీనర్‌గా ఎన్నికైనందుకు బస్టాండ్ ఆవరణంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పార్టీ నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు , నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు ఇచ్చినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఆలయ శిఖర కలశ ప్రతిష్టాపన

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూర్ పంచాయతీ పరిధిలోని కాపు చన్నంపల్లి గ్రామంలో శనివారం ఘనంగా ఆలయ శిఖర ప్రతిష్టాపన మహోత్సవం గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు, తెల్లవారుజాము నుండి అర్చకులు, వెంకటేశ్వర్లు, కిషోర్‌స్వామి, లింగప్ప పోతులప్ప స్వామి విగ్రహాన్ని, శిఖరాన్ని సుందరంగా అలంకరణ చేసి అర్చనలు హెూమాలు కలశస్థాపన, పూర్ణాహుతి గ్రామస్తులు చేత నిర్వహించారు, భక్తులందరికీ అన్నదానం చేశారు.ముఖ్య అతిథులుగా మండల టిడిపి నాయకులు టిడిపి కన్వీనర్ రంగారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, తిప్పారెడ్డి, నందీష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు భూమి పూజ...

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయితీ పెద్దనపల్లి గ్రామంలో మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా మరువ నుండి గ్రామంలోకి సీసీ రోడ్డుకు భూమి పూజ చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు మల్లిరెడ్డి, విజయకుమార్, రామిరెడ్డి, హనుమతరెడ్డి. కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్యాలంపల్లికి విద్యుత్ వెలుగులు నింపుతాం

విశాలాంధ్ర-రామగిరి: మండలంలోని ముత్యాలంపల్లి గ్రామ శివారు నుండి ముత్యాలమ్మ ఆలయం వరకు విద్యుత్ స్తంభాలు, లైట్లు వేసి వెలుగులు నింపుతామని ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు టీడీపీ నేత ధర్మవరపు మురళీ అన్నారు. రామగిరి మండలం ముత్యాలంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ప్రతి 30 మీటర్లకు ఒక స్తంభం చొప్పున 35కరెంట్ స్తంభాలు 250 వ్యాట్ల 40 ఎల్ఈడి బల్బులు అందజేశారు. శనివారం ఆయన పనులను పరిశీలించి సంక్రాంతి పండుగలోపు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దాసరి సుధాకర్, తెలుగు యువత అధ్యక్షుడు లింగా శ్రీధర్ నాయుడు, ఎంపీటీసీ శ్రీనివాసులు, బైటీన్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ముగిసిన వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు ఈనెల ఏడవ తేదీ నుండి 11వ తేదీ వరకు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ, భక్తాదులు, దాతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, చెన్నం శెట్టి రమేష్ కుమార్, జింక రాజేంద్రప్రసాద్, అర్చకులు మోహన్ స్వామి, రాజేష్ ఆచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా చివరి రోజు శాంతి హోమాలు, పూర్ణాహుతి, బలి హారనం కలిస ఉద్వాసన,తదితర కార్యక్రమాలను అర్చకులు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడమ నిర్వహించారు. తొలుత స్వామివారికి విశేష అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ వేడుకలను విజయవంతంగా చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ ఆ దేవుని ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదురు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి గరుడోత్సవం

ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అడక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్,దాతలు, భక్తతుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. అనంతరం శ్రీవారి గరుడ ఉత్సవమును కూడా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, మూలవిరాట్ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ గావించి ప్రత్యేకించిన గరుడ పల్లకిలో స్వామివారిలను ఆశీర్వణలు చేసి పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ గరుడ ఉత్సవము దాతగా కీర్తిశేషులు మోకా చిన్న వెంకటసుబ్బయ్య ,మనవడు ఎం రాఘవేంద్ర రవితేజ హైదరాబాదు వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో తో పాటు అడహక్క చైర్మన్ దాతలను ఘనంగా సన్మానించి వారి పేరిటన అర్చనలు పూజలు నిర్వహించారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వందల సంఖ్యలో భక్తతురు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి కేసు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-తాడిపత్రి: వ్యక్తిపై దాడి కేసు నిందితులను అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురం బైపాస్ రోడ్ నందు ఈనెల 8వ తేదీన రాత్రి సమయంలో హైవే వర్క్ చేస్తున్న మెగా కంపెనీ వర్కర్ సునీల్ కుమార్ పాండే వద్దకి నలుగురు వ్యక్తులు బైక్ మీద వచ్చి అతనిని రాళ్లతో కొట్టి అతని సెల్ ఫోన్ దొంగలించుకొని పారిపోయిన కేసులో సిపిఐ కాలనీకి చెందిన ఆవుల ప్రదీప్, షేక్ హాజీవలి లను ఆటోనగర్ బైపాస్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి 14వేలు విలువచేసే రియల్ మీ సెల్ ఫోన్, యూనికాన్ బైకు స్వాధీనం చేసుకొని, మరో ఇద్దరు వ్యక్తులు 'జువేనల్ ఇన్ కన్ఫిక్ట్ విత్ లా' గా గుర్తించి జువేనల్ జస్టిస్ బోర్డుకి హాజరు పరచామని చెప్పారు.

వైసీపీ జిల్లా సెక్రెటరీ యాక్టివిస్ట్‌గా కేపీ బసప్ప

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వైసీపీ అనంత పురం జిల్లా నూతన కమిటీని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా రాయదుర్గం వైకాపా ఇన్చార్జ్ మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ యాక్టివిస్ట్ గా బొమ్మనహాళ్ మండలం ఊ0తకల్లు గ్రామానికి చెందిన కె.పి బసప్ప నియమితులయ్యారు . ఈ సందర్భంగా కేపీ బసప్ప మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి పెద్ద అవకాశం కల్పించినందుకు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ,రాయదుర్గం వైకాపా ఇన్చార్జ్ మెట్టు గోవిందరెడ్డి, వైకాపా యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నాహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాకే రమేష్ బాబు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మాజీ మండల కన్వీనర్ నారాయణస్వామి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో నివాసం వుండేటటూ వంటి కూటమి నాయకులు బీజేపీ పార్టీ మాజీ మండల కన్వీనర్ నారాయణ స్వామి కుమారుడు శివప్రసాద్ మానసిక అనారోగ్యంతో చనిపోయారని తెలుసుకున్న అనంతరం ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ వారి ఇంటికి వెళ్లి వారిని వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర - అగళి : స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో శనివారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రెవిన్యూ సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం స్వంతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్నా సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుబ్బారావు ఆర్ ఐ చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ గురన్న, వీఆర్వోలు నరసింహమూర్తి ప్రజలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ప్రమాదబీమా ఆసరా

విశాలాంధ్ర-రాప్తాడు: టీడీపీలో సభ్యత్వం పొందిన కార్యకర్తలకు ప్రమాదబీమా వర్తింపజేయడానికి నాడు ఎన్టీఆర్ రూపాయి నుంచి ప్రారంభించారని, ప్రస్తుతం రూ.వందకు చేరుకుందని, వంద చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5లక్షల ప్రమాద బీమా ఇతర ప్రయోజనాలు ఆసరా ఉంటాయని టీడీపీ మండల ఇంఛార్జి ధర్మవరపు మురళీ అన్నారు. ఆయన శనివారం విశాలాంధ్రతో మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10వేలు అందుతుందన్నారు. దీంతోపాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుందన్నారు. ప్రతి రెండేళ్లకు ఓసారి టీడీపీ సభ్యత్వం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పార్టీ సభ్యులకు ఎవరైనా ప్రమాదంలో మరణించిన ఎడల బీమా సౌకర్యం కొరకు దరఖాస్తు చేయదానికి ఈ క్రింది ధ్రువ పత్రాలు ఉండాలన్నారు. ప్రమాదం జరిగిన 15 రోజుల లోపు 9177956972 లేదా 7306299999 నంబర్ కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. అదేవిధంగా 30 రోజుల లోగా కింద పేర్కొన్న డాక్యుమెంట్లను మరణించిన వారి నామినీ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అందజేయాలన్నారు. మరణించిన వారి ప్రస్తుతం నడుస్తున్న ఏడాదికి చెందిన పార్టీ సభ్యత్వ కార్డు, ఎస్సై సంతకం, స్టాంపుతో ఉన్న ఎఫ్ఐఆర్ కాపీ, ఫిర్యాదు పత్రం, శవ పంచనామా రిపోర్ట్, పోస్ట్ మార్టం రిపోర్ట్, మరణ ధృవీకరణ పత్రం ఒరిజినల్, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం, చనిపోయిన సభ్యుని ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ ఐడీ, నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, న్యూస్ పేపర్ కటింగులు, ప్రమాదం జరిగినప్పుడు తీసిన రెండు ఫోటోలు ఉండాలన్నారు. నామినీ ఆధార్ కార్డ్, ఓటర్ ఐడీ, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, పాన్ కార్డు జత చేయాలన్నారు.

కోడిపందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-శింగనమల: అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గం లోని శింగనమల,నార్పల,గార్లదిన్నె మండలాలో ఎవరైనా ఎక్కడైనా కోడిపందేలు, పేకాట ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య పేర్కొన్నారు.సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడిపందేలు, పేకాట నిర్వహాకులపైన మరియు ఆడుతున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని సీఐ సూచించారు. కోడీ పందేలు, పేకాట ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా కోడి పందేలు నిర్వహిం చినా,పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచిం చారు. శింగనమల,నార్పల,గార్లదిన్నె మండలా ల్లో ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి లేదా ఎస్సై,సీఐ లకు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

పాడి రైతుల కోసమే గోకులం షెడ్లు

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని కొత్తపాళ్యం గ్రామానికి చెందిన భాగ్యమ్మ అనే రైతుకు చెందిన మినీ గోకులం షెడ్లను శనివారం మాజీ జెడ్పిటిసి వి.యం పాండుర ంగప్ప టి.ఎస్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి బి.యస్ గురు మూర్తి,తెదేపా మండల కార్యదర్శి జి.కె ఈరన్న,క్లస్టర్ ఇంచార్జ్ హొట్టిబెట్ట భరత్,మాజీ సర్పంచ్ లక్ష్మీనరసప్ప, రవికుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులను ఆదుకోవాలన్నా సంకల్పంతో మినీ గోకులం షెడ్లు మంజూరు చేసిందన్నారు.కూటమి ప్రభుత్వం పాడిన ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో గోకులం షెడ్లను మంజూరు చేస్తున్నామని ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో ఓబులప్ప,టెక్నికల్ ఇంజనీర్ మారేగౌడు,టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి,ఫీల్డ్ అసిస్టెంట్ నాగేంద్రగౌడు రైతులు తదితరులు పాల్గొన్నారు...

గోకులం షెడ్లు ప్రారంభం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలో జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు రెండు లక్షల ముప్పై వేల రూపాయలతో నిర్మించిన పాడి రైతులకు సంబంధించిన 6 గోకుల్ షెడ్లను అధికారికంగా మండల అధికారులు,కూటమి నాయకులు ప్రారంభించారు. వెలిచలమల గ్రామంలో రామాంజులమ్మకు చెందిన గోకుల్ షెడ్‌ను ఎంపిడివో అంజినప్ప,ఏపీవో చంద్రశేఖర్,ఎన్ పి కుంటలో శివమ్మకు చెందిన షెడ్ ను ఈవోఆర్డీ మాధవరెడ్డి,టెక్నీకల్ అసిస్టెంట్ కపివర్ కుమార్ లు టిడిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు,బిజెపి మండల అధ్యక్షుడు బాబ్జాన్ ,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు రామమోహన్ లు ప్రారంభించారు.

రైతులను ఆదుకోవాలన్న సంకల్పమే షెడ్లు

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని కొడిహల్లి పంచాయతీ దాసేదొడనహల్లి గ్రామంలో రంగనాథప్ప అనే రైతుకు చెందిన గోకుల్ షెడ్‌ను శనివారం అధికారులు టిడిపి నాయకులు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతో షేడ్ లు మంజూరు చేసిందన్నారు. ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మడకశిర తెలుగుదేశం ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శివన్న, టిడిపి నాయకులు కుమార్ దాబా రంగా, కోడిహల్లి రమేష్, పూలపల్లి సునీల్ రంగారెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

గోకులం షెడ్ల ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలోని నిద్రగట్ట, ఎర్రగుంటపల్లి, కాచికుంట,చిట్నాడుకు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను శనివారం ప్రారంభోత్సవం చేశారు. నిద్రగట్ట నరసింహప్పఅనే రైతు, ఎర్రగుంటపల్లి యందు చంద్రప్ప, కాచి కుంట యందు మంజునాథ్, చిట్టనడుకు మంజునాథ్ నిర్మించిన గోకులం షెడ్డు ప్రారంభోత్సవాన్ని టిడిపి నాయకులు ,అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ జగదీష్, మండల కన్వీనర్ గణేష్, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ , చన్నప్ప, మంజునాథ్ , సర్పంచ్ లోకేష్ , మాజీ సర్పంచ్ ప్రకాష్ ,తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల షెడ్డు ప్రారంభం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని కల్యం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన గొర్రెల షెడ్డు నిర్మాణం ప్రారంభోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకుడు కల్యం తిప్పేస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది నరసన్న, టీడీపీ నాయకులు బంకు పరమేశ్వర,మాజీ సర్పంచ్ పరమేశ్వర, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సహాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మినీ గోకులం షెడ్లు ప్రారంభం

విశాలాంధ్ర-యాడికి : మండలంలో ఎన్ ఆర్ జి ఎస్ పథకంలో భాగంగా మినీ గోకులం షెడ్లు యాడికి మండలంలో మంజూరు అయిన విషయం తెలిసిందే. చందన, పెద్ద పేట, యాడికి, పిన్నేపల్లి, ఓబులాపురం, ఉప్పలపాడు, చిక్కేపల్లి గ్రామాల్లో రైతులు నిర్మించుకున్న షెడ్లను తెలుగుదేశం సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులకు అందించే ఈపథకం వినియోగించు కోవాలన్నారు. ఒక్కో షెడ్డుకు సుమారు రెండు లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ పథకం పాడి పశువులు, గొర్రెలు,కోళ్లు పెంచుకుంటున్న రైతుల్లకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం నాయకులకు పూలహారాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో, ఏపీఓ రమేష్, రవి కుమార్ రెడ్డి, తెలుగు యువత నాయకులు కోడూరు నీలకంఠారెడ్డి కోన ఉప్పలపాడు రామానుజులరెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మినీ గోకులాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మినీ గోకులాలను రైతులు పశువుల సంరక్షణ కోసం వినియోగించుకోవాలని. హిందూ పురం ఎంపీ పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి ,కొత్త దేవరపల్లి, ఇల్ల వెంకటం పల్లి, గ్రామాలలో జాతీయ ఉపాధి పథకం కింద రైతులకు మినీ గోకులాలను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటి నిర్మాణాలు పూర్తి కావడంతో శనివారం వాటిని వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా కూటమి ప్రభుత్వం జాతీయ ఉపాధి పథకం కింద నియోజకవర్గంలో 300 మినీ గోకులాలను మంజూరైన వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర అభివృద్ధి దేయంగా పనిచేస్తున్నారు అన్నారు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మినీ గోకులాలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిందని. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ ,టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, పశుసావర్ధక శాఖ ఏడి పాటిల్ మల్లేష్ గౌడ్, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం, వెంకటేశు, నాగేంద్ర, గురప్ప, గురుమూర్తి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయేధుడు వడ్డే ఓబన్న

విశాలాంధ్ర-నల్లమాడ: మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆవరణములో వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ఘనంగా జరుపుకున్నారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి కాయు కర్పూరంలో సమర్పించారు. పంచాయతీ సెక్రెటరీ విశ్వనాథ రెడ్డి, మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, హెడ్మాస్టర్ చాంప్లానాయక్ మాట్లాడుతూ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసి వారి వెన్నులు వణుకు పుట్టించారని నేటి యువతకు స్ఫూర్తి ప్రధాతని ఆ వీరుని సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి తెలిపారు. అలాగే వారి జయంతిని జనవరి 11 వ తారీకు జరుపుకోవడం భారతీయులకు స్వేచ్ఛ వాయువులు ఇచ్చినటువంటి మహావీరుని కొనియాడారు, కూటమీ ప్రభుత్వ చేస్తున్న మంచి కార్యక్రమాలను కొనియాడారు, కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దాదిరెడ్డి విశ్వనాథరెడ్డి, మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కుటాలపల్లి ఎంపియుపి స్కూల్ హెడ్మాస్టర్ ఆర్ చాంప్లా నాయక్, సి రాజారెడ్డి, సలాం ఖాన్, పల్లపు శ్రీరాములు, పాల అంజనమ్మ, గందోడిశ్రీరాములు, అబ్బాస్ ఖాన్ ,డ్రైవర్ నరసింహులు, జె.రవీంద్ర, నరసింహులు,బాబావలి, కె బి మంజునాథ రెడ్డి,శ్రీనివాసులు,నాగభూషణం,పల్లపు ప్రసాద్,విశ్వనాథ్ ,ప్రసాద్, గోపాల్, మణి కుమారి,అధికారులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. నల్లమాడలో ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొన్న నాయకులు.

నేటి యువతకు స్ఫూర్తి వడ్డే ఓబన్న

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రాంగణంలో శనివారం ఇంచార్జ్ ఎంపీడీవో నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరంలో దేశం కోసం తన ప్రాణాలర్పించాడని రెండు సంవత్సరాల కిందట ఆయన చేసిన సేవకు ప్రభుత్వం అతనిని గుర్తించి ఆయన జయంతిని అధికారికంగా ప్రకటించడం చాలా సంతోషకర విషయమని మండల వడ్డే రులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి సవితమ్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో విఆర్వో నాగరాజు రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, టిడిపి కన్వీనర్ సిద్ధి లింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సురేష్, మాజీ జెడ్పిటిసి వెంకటరాముడు, నీరుగంటి చంద్ర, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మండల వడ్డెర సంఘ అధ్యక్షులు వడ్డే మోహన్, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, వడ్డే శ్రీనివాసులు, డి వి ఆనంద్, శివప్ప, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: స్థానిక ఎంపిడివో కార్యాలయంలో బ్రిటిష వరుని గడగడలాడించిన వీరుడు వడ్డే ఓబన్న 218వ జయంతిని అధికారికంగా ఘనంగా జరుపుకున్నారు.ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి రాజ్యంలో సర్వ సైన్యాధ్యక్షుడు గా వుంటూ బ్రిటిష్ వారిని తరిమికొట్టారని, అటువంటి వీరుని జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడం ఎంతో గొప్ప స్ఫూర్తిదాయకమని ఈవోఆర్డీ మాధవ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈసీ రమేష్,టి ఏ కపివర్ కుమార్,శరత్,లక్ష్మయ్య,ప్రేమశేఖర్,భావఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రేనాటి వీరుడు వడ్డే ఓబన్న

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాలను జరుపుకున్నారు. రేనాటి వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న దేశానికి ఎంతో త్యాగం చేశారని ఎంపీడీవో రామారావు స్వామి కొనియాడారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న ప్రతిమకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, సీనియర్ అసిస్టెంట్ ఆరాధ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న ఆశయాలకై పోరాడుదాం

విశాలాంధ్ర-చిలమత్తూరు: హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్వంత్రత్య సమర యోధుడు వడ్డెర జాతి ఆణి ముత్యం వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు సందర్భముగా మండల కన్వీనర్ రంగారెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరి గంగాధర్ ఆధ్వర్యంలో చిలమత్తూరు అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి కీర్తి శేషులు నందమూరి తారక రామారావు విగ్రహం వరకు భారీ ఎత్తున ఊరేగింపుగా వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వడ్డెర నాయకులు, కూటమి కార్యకర్త లు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీగా కత్రిమల చెన్నకేశవరెడ్డి

విశాలాంధ్ర-పామిడి: అనంతపురం జిల్లా వైసీపీ ఆర్గనైజేషనల్ సెక్రెటరీగా పామిడి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు పేమ్మక చెన్నకేశవరెడ్డిని వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఉదయం అనంతపురం జిల్లా కమిటీలో ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ నాకు సహకరించిన గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కి నాపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతను అప్పగించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా నూర్ మహమ్మద్

విశాలాంధ్ర-శింగనమల: మండలానికి చెందిన నూర్ మహమ్మద్ వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకునానియామకానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి, జిల్లా నాయకులు శింగనమల నియోజవర్గం వైసిపి కార్యకర్తలకు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

సైబర్ నేరాల విస్తృత అవగాహన

విశాలాంధ్ర-యాడికి: జిల్లా ఎస్పీ ఆదేశాలతో సైబర్ నేరాలను అవగాహన పై తయారు చేసిన క్యాలెండర్లను పంపిణీ, ప్రజల్లో అవగాహన సి.ఐ ఈరన్న ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ నేరాల అవగాహనను విస్తృతం శనివారం చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో సైబర్ నేరాలను అవగాహన చేస్తూ తయారు చేసిన క్యాలండర్లను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండు, హాస్పిటల్, బ్యాంకులు, తదితర ప్రదేశాలలో పంపిణీ చేశారు. డిజిటల్ అరెస్టు, లోన్ యాప్ ఫ్రాడ్స్, ఏపికె ఫైల్స్ ఫ్రాడ్స్ , తదితర మోసాలు గురించి అవగాహన చేయడంతో పాటు సైబర్ నేరాల అవగాహన కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన క్యాలెండర్లను ప్రజలకు, ఉద్యోగులకు అందజేశారు. సైబర్ నేరం జరిగిన తక్షణమే 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సి.ఐ కోరారు.

వైసీపీ మండల కన్వీనరుగా సాకే వెంకటేష్

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ కేంద్రం వైసీపీ మండల కన్వీనరుగా మరూరు గ్రామానికి చెందిన సాకే వెంకటేష్ నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సారథ్యంలో మండలంలోని వైసీపీ శ్రేణులను కలుపుకుని ప్రతి గ్రామంలోనూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఇచ్చిన హామీలను నెరవేర్చేలా టీడీపీ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.